



మరోసారి ఆమెని చూడాలనిపించింది ఆనంద్‌కి!

అవేవీ కళ్ళు చెదిరిపోయే అందం కాదు.

అయితే మళ్ళీ మళ్ళీ చూడాలనిపించే ఆకర్షణ ఉంది ఆమెలో.

ముఖ్యంగా ఆ కళ్ళు!

విశాలంగా ముఖమంతా పరుచుకుని... మెత్తగా జారి ... కోనేటిలో చేపల్లా మెరుస్తూ!

ఆమె చామన ఛాయగా ఉంది. అయినా తీర్చిదిద్దినట్టున్న అంగసౌష్ఠవంతో పొందికగా ఉంది

ఆమె కిటికీలోంచి కదులుతూన్న ప్రకృతిని, అస్తమిస్తున్న భాస్కరుడి అందాన్ని చూస్తోంది

సాయం సంధ్య నారింజ రంగుని ఆమె లేత బుగ్గలకి పులుముతోంది.

ఆమె పక్కన బురఖా వేసుకుని ఒక స్త్రీ కూర్చుని ఉంది. ముస్లిం స్త్రీ పక్కనే కాపలా కాస్తున్నట్టు వీరగా, దుబ్బుగా కోరమీసంతో ఉన్న మనిషిని చూస్తే, ఆమె భర్త అని అనిపిస్తుంది ఎవరికైనా!

రైలు పచ్చని పొలాలు, చెట్లు దాటుకుంటూ తన గమ్యం వైపు ఉరకలు వేస్తోంది.

ఆనంద్ పక్కనే కూర్చుని ఉన్న షష్టిపూర్తి జంట కూర్చునే హాయిగా కునుకు తీస్తోంది.

ముస్లిం స్త్రీ పక్కన పడుకోబెట్టి ఉన్న ఆరునెలల పసిగుడ్డు ఏకధాటిగా రాగం అందుకుంది.

ఆమె పిల్లను ఎత్తుకుని ఊరుకోబెట్టి పాటుపడుతోంది.

"ఇంత చదువుకున్నా ఈ ముస్లిం స్త్రీలు వాళ్ళ సంప్రదాయమైన బురఖాని వదిలిపెట్టలేకపోవడం నిజంగా గొప్పకదండీ! మన వాళ్ళు నాలుగు ముక్కలు చదువుకుంటే చాలు. సంప్రదాయాల్ని అవహేళన చేయటం విధి అనుకుంటారు" పిల్లవాడి ఏడుపుకి లేచిన ముసలాయన ఆనంద్‌తో మాట కలిపాడు.

ఆనంద్‌కి ఏం అనాలో తోచలేదు. నవ్వి ఊరుకున్నాడు.

ఆనంద్ నుంచి జవాబు రాకపోయేసరికి తక్షణమే సుషుప్తిలోకి జారుకున్నాడు ముసలాయన.

"హు, గొప్ప సంప్రదాయమే! మగవాడు తన స్వార్థం కోసం శతాబ్దాల క్రితం ప్రవేశపెట్టిన బురఖాని చదువుకున్న స్త్రీ కూడా అమలు పరచడం అవివేకం!" హఠాత్తుగా ఆవేశంతో అన్నది ఆమె.

ఆనంద్ ఉలిక్కిపడ్డాడు.

ఆమె ఎవరితో అంటున్నది?

"ఏమంటున్నారు?"

"ఆడదాన్ని అణగదొక్కడానికి బురఖాని కనిపెట్టారంటున్నాను."

సందేహం లేదు, ఆమె తనతోనే మాట్లాడుతోంది.

ముసలాయన అభిప్రాయానికి వంత పాడుతూన్నట్టుగా నవ్వి, ఇప్పుడు ఈవిడ అన్నదానికి కూడా "ఔను" అంటే ఆమె తనని వెన్నెముక లేని ప్రాణిగా అపార్థం చేసుకోవచ్చు. అదీగాక ఆమె 'తన' జాతి మీదనే అపవాదు వేస్తోంది. ఆ జాతి మనిషిగా ఆమెకు జవాబు చెప్పాల్సిన విధి తన మీద ఉంది.

"అలా అని ఎందుకనుకుంటారు? ఆడదానికి మరింత రక్షణ కల్పించడానికే బురఖా ఆచారం వచ్చిందని ఎందుకనుకోరు? బురఖాలో ఉన్న మనిషి అందచందాలు ఎదుటి వాడికి కనిపించవు. కనక ఆమె వెంటపడి గోల చేసే అవకాశం మగవాళ్ళకి ఉండదు కదా!"

"నాన్సెన్స్! బురఖాలో ఉన్నది ఆడదని తెలుస్తూనే ఉంటుంది కదా! అయినా అందమైన అమ్మాయిలనే గోల చేస్తారా

బ్యాంకింగ్ సర్వీస్
రిక్రూట్‌మెంట్ బోర్డు

"BANK COMPETION EXAMS"
for Clerical Cadre
By Dr. S. Lakshmi Narayana
M A., Ph.D.

Intelligence & Psychological Tests, Arithmetic, Essays & Letter-Writing

ధర : 12-00 రూ॥లు

డి. బోస్ & బ్రదర్స్,
3—3—858 కాచిగూడ,
హైదరాబాదు 500 027.



దీర్ఘవ్యాధులకు ఉత్తమ వైద్యం!



దురభ్యాసములకులోనై దాంపత్యసౌఖ్యంపొంద లేనివారు,హెర్నియా, దుర్వ్యాధులకు పొట్టు ద్వారావరిబీజము(బుడ్డ). మూత్రవ్యాధులు, ఇస్నోఫీలియా, దమ్ము, ఉబ్బసమునకు ఆపరేషనులేకుండ రండి.

డా॥ దేవర,
5/1, బ్రాడీపేట, గుంటూరు-2
బ్రాంచీలు: 26, నార్త్‌ఉస్మాన్‌రోడ్, మద్రాసు-17
మర్యాదగుడవద్ద, తెనాలి.






చౌరిమ్
లోషన్
గజ్జి, తామరకు పేటెంటు మందు
అన్ని షాపులలోను దొరకును



పాస్ గ్యారంటీ
ఫెయిలయిన ఫీజు వాపసు

డైరక్టు B.A., B.,Com., ఆంధ్రా యూనివర్సిటీ

పోస్టలు/పోరంట కోచింగ్ కలదు తెలుగు/ఇంగ్లీషు మీడియం కలదు.
వివరములకు, Rs. 3/- M.O. చేయండి.

H.O. విజయా ట్యుటోరియల్ కాలేజి,
గూడూరు, నెల్లూరు జిల్లా * బ్రాంచి 14/27A కమలానగర్, అనంతపూర్.



శ్రీశ్రీనివాస
నగలు
నాణ్యానికి ప్రఖ్యాతిగాంచినవి.
(22 క్యా) బంగారు రేకు కవరింగ్‌చేయబడినవి



శ్రీశ్రీనివాస గోల్డ్‌కవరింగ్‌వర్క్స్


## బురఖా

మీ ఉద్దేశం? అనాకారులని "కామెంట్స్" అనే శూలాలతో గుచ్చి గుచ్చి వదలరూ? మీ మగవాళ్ళ సంస్కారం ఆలవర్చుకుంటే ఇలా అందాన్ని తెరవెనక దాచాల్సిన అవసరం ఉండదు."

"అదీ నిజమే అనుకోండి! అయినా అది వాళ్ళ ఆచారం. దాన్ని మనం ఎలా తప్పు పట్టగలం?" రాజీ ధోరణిలో అన్నాడు ఆనంద్. ఆమె రెచ్చిపోవడంతో ఆ ప్రసంగం అంతటితో ఆపేస్తే బావుంటుం దన్నట్టుగా అతనికి తోచింది.

"ఈ కాలంలో ఇంకా ఎవరూ లేమిటండీ! చదువుకున్నవాళ్ళు ఇప్పుడిప్పుడే బురఖాల నుంచి బయటికి వస్తున్నారు. అది సంతో షించాల్సిన విషయం. నాకు ఎప్పుడూ ఒక డౌట్ వస్తూంటుందండీ, పదిమంది ఒకే రకం బురఖాలు వేసుకుంటే భర్తకి వాళ్ళల్లో తన "బీబీ" ఎవరో ఎలా తెలు స్తుందా అని!" అంటూ పకపకా నవ్వింది ఆమె.

సంభాషణ హాస్యధోరణిలో పడినందుకు తేలిగ్గా నిట్టూర్చాడు ఆనంద్.

ఆ సరికి రైలు విజయవాడ చేరింది.

"నేను టిఫిన్ తినడానికి వెళుతున్నాను. మీ కేమైనా తెచ్చిపెట్టమంటారా?" ఆనంద్ లేచి నిలబడ్డాడు.

"నో థాంక్స్, నా దగ్గర ఫ్రూట్స్ ఉన్నాయి."

ఆనంద్ టిఫిన్ చేసి వచ్చేసరికి ఆమె ఆనంద్ సీట్లో కూర్చుని ఏదో తెలుగు పేపరు చూస్తోంది.

ముస్లింస్త్రీ ఆమె స్థానంలో కిటికీ దగ్గర కూర్చుని, కిటికీ అవతల ఉన్న మరో రెండు బురఖాలతో ఖుషీగా కబుర్లు చెబుతోంది.

షష్టిపూర్తి దంపతులు ఇడ్లీ ఫలహారం చేస్తున్నారు.

ఆనంద్‌ని చూడగానే ఆమె కిటికీని మరింతగా కరుచుకుంటున్నట్లు జరిగింది.

అంటే తనని పక్కన కూర్చోమంటు న్నట్టే.

ఆనంద్ ఆమె పక్కన కూర్చున్నాడు.

షష్టిపూర్తి దంపతులు మరికాస్త ఆ వైపుకి జరిగారు.

ఆనంద్ తను తెచ్చిన రెండు యాపిల్ పళ్ళు ఆమె చేతి కిచ్చాడు.

"ఇప్పుడే అరటిపళ్ళు తిన్నాను. మళ్ళీ ఇవి ఎందుకు తీసుకున్నారు? ఒకటి మీరు తినండి!" అందంగా నవ్వుతూ ఒకపండు మాత్రం పుచ్చుకుంది ఆమె.

బురఖా ఆడవాళ్ళు గోలగోలగా ఉర్దూలో మాట్లాడుకుంటున్నారు.

ముస్లిం స్త్రీ కాళ్ళదగ్గిర ఉన్న సంచి లోంచి, ఎంబ్రాయిడరీచేసిఉన్న మెరుస్తున్న పల్చని బురఖాని తీసి వాళ్ళకి చూపిస్తూ "షహనాజ్ కె వాస్తే లియా హై" అని చెప్తోంది.

వాళ్ళు ఆసక్తిగా ఆ బురఖాని, దానిమీద ఉన్న ఎంబ్రాయిడరీ పనితనాన్ని చూస్తున్నారు.

"వాళ్ళ ముట్టాల పిల్ల షహనాజ్ కొత్తగా పెద్దమనిషి అయిందేమో! ఆ అమ్మాయి కోసం బురఖా అనే జైలుని కొనిపెట్టుకు వెళుతోంది ఈవిడ." ఆనంద్‌కి మాత్రం వినిపించేలా అంది ఆమె.

ఆనంద్‌కి నవ్వు వచ్చింది.

రైలు కదిలేదాకా మరి మాట్లాడుకో లేదు వాళ్ళు.

ఆమె పేపర్ చదవడంలో మునిగి పోయింది.

అది మర్నాటి పేపరు. అది విజయవాడ కాబట్టి రాత్రి పదిగంటలకే వచ్చేసింది.

రైలు కదలగానే ఆమె తన సీట్లోకి వెళ్ళి పోయింది.

హఠాత్తుగా ఆమెలో ఏదో మార్పు వచ్చినట్టుగా కనిపించింది ఆనంద్‌కి. ఆమె మొహం వివర్ణం అయింది.

"చూస్తారా!" అంటూ జవాబుకోసం ఆశించకుండా, పేపర్ ఆనంద్ చేతిలో పెట్టేసి, చీకట్లోకి చూస్తూ కూర్చుంది ఆమె.

ఆమె మొహంలో ఆందోళన స్పష్టంగా కనిపిస్తోంది.

రైలు కృష్ణానది మీద చప్పుడుచేస్తూ వెళుతోంది.

ఆమెను గురించే ఆలోచిస్తూ పేపర్ యథాలాపంగా తిరగేస్తున్న ఆనంద్ కళ్ళు హఠాత్తుగా చురుగ్గా మారాయి.

మూడవపేజీలో "కనబడుటలేదు" అనే ప్రకటన కింద ఆమె ఫొటో!

దటుక్కున తల తిప్పి ఆమె వైపు చూశాడు.

సరిగ్గా అదేసమయానికి ఆమె ఆనంద్ మొహంలోకి చూస్తోంది.

ఆనంద్ చూపులు తప్పించి, నాలుగవ పేజీలోకి వెళ్ళిపోయాడు.

ఆమె అశాంతిగా తన సీటులోనే అటూ ఇటూ కదులుతోంది.

కాస్సేపటికి కిటికీ మీదకు వాలి కళ్ళు మూసుకున్నది.

ఆనంద్ మళ్ళీ మూడవ పేజీలోకి వచ్చి ఆత్రుతగా వివరాలు చదివాడు.

'అమ్మా అపర్ణా! నీకుఇష్టంలేని పెళ్ళి ఎన్నడూ చేయం. ఎక్కడున్నా వెంటనే తిరిగిరా! అమ్మ నీకోసం బెంగ పెట్టుకుని ఒక్కరోజులోనే మంచం పట్టింది. నువ్వు వస్తేనేగాని దక్కదు. సురేష్‌తో నీ పెళ్ళి జరిపించడానికి మాకేమీ అభ్యంతరంలేదు.

పై ఫొటోలో అమ్మాయికి ఇరవై ఏళ్ళు. చామన చాయగా ఉంటుంది. తెచ్చి అప్పగించినా, ఆచూకీ తెలిపినా ఐదువేల రూపాయలు బహుమానం!'

మరోసారి ఆ ఫొటోని, ఆమెను మార్చి మార్చి చూశాడు ఆనంద్.

సందేహం లేదు—

అపర్ణ...ఆమె...ఒక్కరే!

"అపర్ణ" అప్రయత్నంగా ఆ పేరుని పైకి అనేశాడు ఆనంద్.

"ఏం అన్నారు?" ఆమె ఉలిక్కిపడి కళ్ళు విప్పింది.

ఆనంద్ కంగారుపడి, "అబ్బే ఏంలేదు! అపర్ణ పేరు ఎలా ఉంది?" నోటికి వచ్చినట్టు అడిగేశాడు.

ఆమె మొహంలో గబగబ రంగులు మారాయి. "ఇప్పుడు హఠాత్తుగా ఆ పేరు ఎందుకు గుర్తుకు వచ్చింది మీకు?"

మళ్ళీ మాటలకోసం వెతుక్కోవాల్సి వచ్చింది ఆనంద్‌కి.

"మా అక్కయ్య కూతురి కోసం ఆ పేరు సజెస్ట్ చేద్దాం అనుకుంటున్నాను!"

"బాగానేవుంది అర్పణ, అపర్ణ, అర్చన, అచల, అనిల— ఇటువంటి పేర్లన్నీ బాగానే వుంటాయి. అయితే కొన్నాళ్ళకి పేర్లవిబట్టి తెలుగు వారెవరో, బెంగాలీలు ఎవరో చెప్పలేం!" పొడిగా అంది.

ఆనంద్ సంభాషణ పొడిగించటం ఇష్టంలేనట్టు ఆగిపోయాడు.

అతను చీకట్లోకి చూస్తున్నా, అతని మనసు తీవ్రంగా ఆలోచిస్తోంది.


అపర్ణ ఎవరో సురేష్‌ని పెళ్ళి చేసుకో దలచి, వాళ్ళ తల్లిదండ్రులు మరో సంబంధాన్ని స్థిరపరచడం వల్ల ఇంట్లోంచి పారి పోయి వస్తోందన్నమాట! ఆడపిల్ల ఒంటరిగా ఇల్లు వదలి రావడం ఎంత ప్రమాదం!

"ఇంతసేపూ అడగనేలేదు, మీ పేరు?"

ఆమె చురుగ్గా ఆనంద్ కళ్ళల్లోకి చూసింది.

"ఇప్పుడు హఠాత్తుగా నాపేరు అడగా లని ఎందుకు కనిపించింది మీకు?"

ఆనంద్ నీళ్ళు నమిలాడు.



"విజయ" మళ్ళీ తనే అంది. "ఎక్కడికి ప్రయాణం అని కూడా మీరు ఇప్పుడు అడుగుతారని నాకు తెలుసు. వారంరోజులు మద్రాస్ చూసి వద్దామని, మా పిన్నిదగ్గరకి బయలుదేరాను!"

ఆమె అబద్ధం చెబుతోందని ఆనంద్ గ్రహించాడు. మద్రాస్‌లో దిగగానే అపర్ణని ముందు తమ ఇంటికి తీసుకువెళ్ళాలి. ఇంట్లో ప్రశాంతంగా ఆమెతో మాటాడి, నచ్చజెప్పి, హైదరాబాద్ తీసుకువెళ్ళి ఆమె తల్లిదండ్రులకి అప్పజెప్పాలి. వాళ్ళిచ్చే ఐదువేల రూపాయల మీద తనకి ఆశలేదు. ప్రయాణం ఖర్చులు ఇస్తే చాలు!

అపర్ణ కిటికీని ఆనుకుని కునుకు తీస్తోంది.

ఆనంద్ ఆమెను గురించే ఆలోచిస్తూ కిటికీమీదకు ఒరిగాడు.

మళ్ళీ అతనికి మెలకువ వచ్చేసరికి రైలు ఏదో స్టేషన్‌లో ఆగివుంది.

"కాఫీ...కాఫీ" అరుచుకుంటూ వస్తున్నాడు ఓ కుర్రాడు.

"ఏ స్టేషన్ ఇది?" అడిగాడు ఆనంద్.

"కావలి. కాఫీ...కాఫీ" అరుస్తూ వెళ్ళిపోబోతున్నాడు కుర్రాడు.

"ఏయ్, కాఫీ- ఇలారా" అరిచాడు ఆనంద్.

కుర్రాడు అందించిన కాఫీగ్లాసు అందుకుంటూ ఎదుటి సీట్లోకి చూసిన ఆనంద్ ఉలిక్కిపడ్డాడు.

అపర్ణ సీటు ఖాళీగా వుంది!

బాత్‌రూమ్‌కి వెళ్ళిందేమో!

సీట్ కింద ఆమె తాలూకు స్ట్రెస్‌నూట్ కేస్ ఏది?

అపర్ణ ఎక్కడో దిగిపోయినట్టుంది!

"రైలు కదిలిపోతోంది — తొందరగా తాగండి కాఫీ" తొందర పెడుతున్నాడు కుర్రాడు.

కాఫీ తాగకుండానే గ్లాసు, పై జేబు లోంచి అర్ధరూపాయి తీసి, కదులుతున్న రైలులోంచి కుర్రాడి చేతిలో పెట్టేశాడు ఆనంద్

పై జేబులో చేయి పెట్టినప్పుడు తగిలిన పచ్చనోటుని ఆశ్చర్యంగా పైకి తీశాడు.

## బురఖా

ఆ నోటు తనది కాదు - తన జేబులోకి ఎలా వచ్చింది?

ఆ వందరూపాయల నోటులో మరో తెల్లకాగితం మడత.

ఆత్రుతగా దాన్ని విప్పాడు.

"మిస్టర్ ఎక్స్‌గారికి, (మీ పేరు తెలియదుగా మరి!)

ఆ పేపర్లో అపర్ణ ఫొటో చూసి నేను చాలా ఆశ్చర్యపోయాను. అపర్ణలో నా పోలికలు చాలా వున్నాయి.

అయితే ఆ పోలిక నాకే కనిపించిందా వేరే వాళ్ళకి కూడా కనిపిస్తుందా అని తెలుసుకోడానికి ఆ పేపరు మీకిచ్చాను. మీకూ నా మీద అనుమానం వచ్చిందని గ్రహించాను.

అపర్ణని తెచ్చిస్తే ఐదువేలరూపాయలు బహుమానం అన్నారు వాళ్ళు. ఒకవేళ ఎవరైనా నన్ను బలవంతంగా తీసికెళితే అక్కడ ఆ అపర్ణ వాళ్ల తల్లిదండ్రులకీ, ఆ అన్‌నౌన్ సురేష్‌కీ నేనెంత కన్‌ఫ్యూజన్‌ని సృష్టిస్తానో ఊహించలేను. తర్వాత మరో భయంకరమైన ఆలోచన వచ్చింది. ఒకవేళ ఎవరైనా ఈ ఐదువేలకంటే ఎక్కువ రాబట్టాలని నన్ను కిడ్నాప్ చేయవచ్చు, ఆ అపర్ణని నేను కాదని ఎంత మొత్తుకున్నా వాళ్ళు వినకపోవచ్చు క్షణంలో నేనెంత ప్రమాదంలో ఉన్నానో నాకర్థం అయింది.

అందుకే మద్రాస్ ప్రయాణం క్యాన్సిల్ చేసుకున్నాను. తెలియని ఊళ్ళో, భాషరాని ప్రాంతంలో నాకే ఆపద వచ్చినా దిక్కుండదు. అందుకే ఒంగోలులో దిగి పోవాలనుకుంటున్నాను. అక్కడ మా మామయ్య ఉంటాడు.

ఇంతకీ మీకీ విషయం అంతా ఎందుకు రాస్తున్నానంటే బురఖా ఆడవాళ్ళకి ఏ విధంగానూ ఉపయోగపడదనే నా వాదం తప్పని ఇప్పుడు అర్థం అయింది. ఈ పరిస్థితిలో ఆ బురఖా నాకు అత్యవసరం. మా మామయ్య ఇంటివరకూ బురఖాలో వెళితేనే మంచిదనిపించి, పక్కను న్న మిసెస్ షహనాజ్ కోసం కొన్న బురఖా తీసుకున్నాను. అసలే వెలుగు వచ్చేవరకు వెయిటింగ్ రూమ్‌లో ఉండవలసివుంటుంది. ఆవిడకి నా గురించి అంతా చెప్పి, క్షమార్పణలతో ఈ వందరూపాయలు ఆవిడకిచ్చే బాధ్యత మీ మీద ఉంచుతున్నాను. నెరవేరుస్తారు కదూ!

ఒంగోలు దగ్గర పడుతూన్నట్టున్నది. లైట్లు మెరుస్తూ కనిపిస్తున్నాయి. సెలవా మరి!

— విజయ"

## వికసిత కుసుమం

కారణం తెలియదు
కత్తులు తీసారు
గట్టిగా నూరారు
క్షణాల్లో, నిముషాల్లో
గృహదహనాలు — లూటీలు
నాశనం—సర్వనాశనం
ఐనాక నేడి చల్లారింది —!
ఎందుకిలా చేసారంటే?
"ఏమో—వాడురుకుతుంటే నేనూ ఉరికాను
వాడు విసిరితే, నేనూ విసిరాను"—
"వాడు నూతిలో దూకితే నీవు దూకుతావా?"
"కాను"
వాడు విసురుతుంటే నీవూ విసురుతావా?
"మరి విసరను..."
ఆలోచనలేని, అర్థంలేని తన
ఆవేశాన్ని తిట్టుకుంటూ
పశ్చాత్తాపంతో వున్న
యువతరంలోని
ఓ వికసిత కుసుమం ఇది.

— సూర్యదేవర రామమోహన్

ఈ పాటికి మీరు నా సీటు ఖాళీగా వుండటం చూసి "అపర్ణ పారిపోయింది మళ్ళీ!" అనుకుంటూ వుంటారని నాకు తెలుసు. కారణం ఇది!

మనుషుల్ని పోలిన మనుష్యులుంటారని విన్నాను - సినిమాల్లో చూశాను— ఇప్పుడు అది అక్షరాలా నిజం అనిపిస్తోంది నాకు!